RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 299
గురువారం, అక్టోబర్ 15, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

కుళ్ళిన పండ్ల మధ్య మంచి పండును
ఉంచితే అది కూడా చెడిపోతుంది.
చుట్టూ చెడ్డ మనుషులు ఉంటే
మనిషి పరిస్థితి కూడా అంతే.

సీజేపీ నేతల కస్టడీపై

విపక్షాలు ఫైర్



న్యూఢిల్లీ:ల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలను జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. జాతీయ జెండాను ప్రదర్శించినందుకు యువతను జైలుకు పంపడమేంటని ప్రశ్నించాయి. నిరసన తెలిపే హక్కును హరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విపక్ష నేతలు విమర్శించారు. జంతర్‌మంతర్ దేశ ప్రజలదని, దాన్ని తిరిగి సాధించుకుంటామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని జైల్లో పెడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం నేరం కాదని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇలా చేసినందుకు యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ఇండియా కూటమి వేర్వేరు వేదికలపై ఉన్నప్పటికీ అందరి లక్ష్యం ఒక్కటే. రాజ్యాంగం కల్పించిన హక్కులను కోరుతూ పౌరులు చేస్తున్న ఆందోళనలన్నీ ఒకే పోరాటంలో భాగం. జంతర్‌మంతర్ భారత ప్రజలకు చెందినది. దాన్ని తిరిగి సాధించుకుంటాం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ తెలిపారు.

తెలంగాణలో పెట్టుబడులకు పూర్తి భద్రత

లాభం సత్వర అనుమతులు

■పెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

■కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదన్నారు.



హైదరాబాద్ : : పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఓ భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రైజింగ్ పాలసీతో అనుకూలమైన విధానాలను అనుసరిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్?లో సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జనాభా శాతాన్ని మించి తెలంగాణ రాష్ట్రం జీడీపీకి తన వాటా అందిస్తోందిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదని మంచి పాలసీతో ఎవరు వచ్చినా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ఏ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడ్డా అందులో మహిళల భాగస్వామ్యం ఉన్న దేశమే అత్యధికంగా ఆర్థికంగా ఎదిగిన దేశమని రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే రాష్ట్రంలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణపెట్టుబడులు పెట్టే యువ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానం పలుకుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, రాయితీలు, ప్రోత్సాహకాలతో సమగ్ర విధానం రూపొందించిందన్నారు. తెలంగాణను మూడు ఎకనామిక్ జోన్లుగా అర్బన్, పెరి-అర్బన్, రూరల్ విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. సర్వీస్?, తయారీ, వ్యవసాయ రంగాలకు సమప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ జనాభాలో రాష్ట్ర వాటా 2.5 శాతమే అయినా జీడీపీలో 5 శాతం తెలంగాణ నుంచే అందిస్తున్నామని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెట్టుబడులు, కచ్చితమైన ప్రణాళికలు, పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాల సాధన సాధ్యమని సీఎం పేర్కొన్నారు. వ్యక్తులుగా కంటే అందరూ ఒక కమ్యూనిటీగా ఏకమైతేనే యువతకు మరింత బలమని అభిప్రాయపడ్డారు.

దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది



న్యూ ఢిల్లీ :భారతదేశ సంగీతం, నృత్యం, సినిమాలు, వంట కాలు దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమా జాలతో అనుసంధానిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వీటి వల్ల దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జా తీయంగా గుర్తింపు పెరుగుతోందని కొనియాడారు. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు 'జ్ఞాన్ భారతం' కార్యక్రమం ద్వారా భారత పురాతన తాళపత్రాల వారసత్వాన్ని కూడా ప్రభుత్వం పరిరక్షిస్తోందని ఆయన తెలిపారు. అక్టోబర్ 14 నుంచి 16 వరకు దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృ తిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్య లు చేశారు. సదస్సు ప్రార ంభోత్సవ కార్య క్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ ప్రధాన మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా పాల్గొన్నారు. విదేశాల నుంచి పురాతన కళాఖండాలను తిరిగి భారత్?కు తీసుకువచ్చే ప్రయత్నాలు కొత్త ఊపును అందుకున్నాయని తెలిపారు. అదే సమయంలో భారతదేశ సాంస్కృతిక వార సత్వానికి అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోం దని మోదీ చెప్పారు.భారతదేశ సాంస్కృతిక వారసత ్వం, సరిహద్దులకు అతీతంగా విస్తరించిన దాని నాగరికతా వారసత్వం అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ఈ సదస్సును కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని 'ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్' నిర్వహిస్తోంది. ప్రపంచంతో భారతదేశానికి ఉన్న చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. సాైటీ' (బృహత్తర భారత్ పరిషత్) శతజయ ంతి ఉత్సవాలకు కూడా ఇది వేదికైందని పేర్కొంది.

యాసంగిలో వరి సాగు విస్తీర్ణం

తగ్గే అవకాశం

హైదరాబాద్, అక్టోబర్14:

రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేప థ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశి ంచారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశు గ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచిం చారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొను గోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభా వాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజి టల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు.ప్రతి 12 రోజులకు ఎరువుల



వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీ యంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచిం చారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.

కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ..

రాంచందర్‌రావుకే మొగ్గు?



హైదరాబాద్: తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముమ్మరం చేసింది. ఈసారి టికెట్ల కోసం గతంలో ఎన్నడూ లేనంతగా ఆశావహులు పోటీ పడుతుండటంతో, ఎంపిక ప్రక్రియ ఆసక్తికరంగా మారింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ, పలువురు సీనియర్లు గట్టిగా లాబీయింగ్ చేస్తుండటంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది.ఈ రెండు స్థానాలకు సంబంధించి ఆశావహుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు బీజేపీ రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ కమిటీలు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలను స్వీకరించాయి. ఈ నివేదికలను బుధవారం రాష్ట్ర నాయకత్వానికి అందజేయనున్నాయి. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల స్థానానికి సుమారు 13 మంది, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి ఏడుగురు నేతలు పోటీలో ఉన్నారు. హైదరాబాద్ స్థానానికి రాంచందర్‌రావుతో పాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, డోకూరి పవన్‌కుమార్, గౌతమ్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి వంటి నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తన అనుచరుడైన పవన్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం.

వచ్చే బతుకమ్మ నాటికి

ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత

హైదరాబాద్ :హైదరాబాద్, అక్టోబర్ 14: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఫ్లాట్‌తో పాటు భూమిలో వాటాకు సంబంధించిన హక్కులు కూడా కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే లక్ష్యమని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన



పేదలందరికీ దశలవారీగా ఇళ్లను కేటాయిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం మరో అవకాశం



హైదరాబాద్, అక్టోబర్ 14:

రాష్ట్రంలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా ఫూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించింది. అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2026 ఫాల్ సెషన్‌లో విదేశాల్లో చదవాలనుకునే అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా విదేశాల్లో మాస్టర్స్, డాక్టోరల్ కోర్సుల కోసం విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు.

సర్ పై సుప్రీంకోర్టులో

ఒవైసీ పిటిషన్



హైదరాబాద్ :ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరు తూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరే ట్' (ఈడీ) తెలం గాణ హైకోర్టును ఆశ్రయి ంచింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్క రించేలా ఆదేశాలు ఇవ్వా లని ఈడీ తన పిటి షన్‌లో అభ్యర్థించింది. సుదీర్ఘకాలంగా పెండిం గ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెం డింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నింది తులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు పరిష్కా రం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితుల ంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది.గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి.

కోరుట్ల నూతన సీఐగా

కొమ్ము తిరుపతి బాధ్యతల స్వీకరణ



జగిత్యాల జిల్లా :కోరుట్ల
అక్టోబర్ 14 (మెదక్ టుడే)న్యూస్
కోరుట్ల నియోజకవర్గం పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా కొమ్ము తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన పోలీస్ శాఖ బదిలీల్లో భాగంగా ఆయనను కోరుట్లకు బదిలీ చేయగా, తాజాగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటానని ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సహకరించాలని తెలియజేసారు.

చేగుంటలో మదురై తాటిబెల్లం

కాఫీ సెంటర్ ప్రారంభం



చేగుంట అక్టోబర్ 14 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వామి నూతనంగా ఏర్పాటు చేసిన "మదురై తాటిబెల్లం కాఫీ సెంటర్" ను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, చేగుంట మహంకాళి గుడి చైర్మన్ సంద్రుగు సతీష్, వివిధ గ్రామ సర్పంచ్ లు, ఎఎంసి డైరెక్టర్లు, స్టాలిన్, నర్సింహులు, అన్న ం ఆంజనేయులు, మొజామిల్, దొంతి రెడ్డి బాల్ రెడ్డి, కాశబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పుర్ర ఆగం, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, దుబ్బాక.
నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రపుల్, మండల యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ కాం గ్రెస్ నాయకులు తయాబ్, నాగులు, నవీన్ నాయక్, సంతోష్, కృష్ణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చేగుంటలో ఘనంగా

అంబేద్కర్ ధమ్మ దీక్షా దినోత్సవం



చేగుంట అక్టోబర్ 14 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన రోజు సందర్భంగా చేగుంటలో అంబేద్కర్ యువజన సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగ్‌పూర్ దీక్షాభూమిలో అంబేద్కర్ బౌద్ధ దీక్ష తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, యువజన సంఘ్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ్ అధ్యక్షులు పి. విష్ణుకుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగ రూపశిల్పి, నవ భారత నిర్మాత, భారతదేశపు మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రివర్యులు అంబేద్కర్ భారతదేశంలోని అన్ని వర్గాల స్వేచ్ఛ, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. మనువాదులు కులం పేరిట అంబేద్కర్‌ను ఎంత ఇబ్బంది పెట్టినా వాటిని అధిగమించి, దేశంలో ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కులు మరియు రాజ్యాంగ ఫలాలు అందించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమోఘమని, ఇతర దేశాలు కూడా ఆయనను కొనియాడటం ఎంతో గొప్ప, మరుపురాని సంఘటన అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, స్టాలిన్, నర్సింహులు, బక్క బాబు, బాలేష్, అక్బర్, నరేష్, రాజు, జీవన్, గణేష్, అంజి, నవీన్, ప్రవీణ్, వీపుల్, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మమ్మ ఇంటికొచ్చి అనంతలోకాలకు

నీటి గుంతలో పడి తొమ్మిదేళ్ల బాలుడి మృతి




కురవి, అక్టోబర్ 14 : దసరా సెలవుల్లో అమ్మమ్మ ఇంటికి వచ్చి స్నేహితులతో ఆటలాడుకుంటూ ఆనందంగా గడపాల్సిన బాలుడిని నీటి గుంత మృత్యువు రూపంలో కబళించింది. అప్పటికే తొలి సంతానమైన కుమార్తెను కోల్పోయిన ఆ తల్లిదండ్రులకు.. ఇప్పుడు ఒక్కగానొక్క కుమారుడు సైతం దూరమయ్యాడు. కుటుంబంలో తీరని విషాదాన్ని నింపిన ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ శివారు కాకులబోడు తండాలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మరిపెడ మున్సిపాలిటీ ఐదో వార్డుకు చెందిన బోడ హరీష్– అరుణ దంపతుల కుమారుడు అక్షిత్ (9) స్థానిక కేరళ గ్లోబల్ స్కూల్లో మూడో తరగతి చదువుతున్నాడు.దసరా సెలవులు రావడంతో కురవి మండలం నేరడ శివారు కాకులబోడు తండాలోని అమ్మమ్మ, తాత బానోత్ సరోజ మల్సూర్ ఇంటికి వచ్చాడు. తండా సమీపంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతంలో ఉన్న నీటి గుంతల వద్దకు వెళ్లిన అక్షిత్ ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. గుంతలో బాలుడు పడిపోయిన విషయాన్ని అతడితో పాటు వెళ్లిన పిల్లలు చెప్పడంతో మేనమామ నరేశ్ వెంటనే అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే బాలుడు మృతి చెందడంతో తండావాసులు గుంతలో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు.

సేవాలాల్ మహారాజ్ స్వాములకు రూ. 50,000 ఆర్థిక సాయం

అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





అమీన్‌పూర్,అక్టోబర్ 14:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్ తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్షా మాల ధరించిన భక్తులకు మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. దీక్షా విరమణ నిమిత్తం పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లేందుకు స్వాముల ప్రయాణ ఖర్చుల కోసం ఆయన ఈ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... "జగదాంబ అమ్మవారి ఆశీస్సులు, సంత్ సేవాలాల్ మహారాజ్ కృపాకటాక్షాలతో బంజారా సోదరులంతా ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలి. మన ఊరి పక్కనే ఉన్న ఐలాపూర్ తండా వాసులు నియమనిష్టలతో సేవాలాల్ మహారాజ్ మాల ధరించడం ఎంతో అభినందనీయం. గ్రామం, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే సదుద్దేశంతో భక్తిశ్రద్ధలతో ముందుకు సాగుతున్న స్వాములకు నా వంతు బాధ్యతగా దారి ఖర్చుల నిమిత్తం రూ. 50,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. వారి యాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నాను" అనిపేర్కొ ్నారు.అనంతరం సహాయం పొందిన స్వాములు, తండా పెద్దలు మాట్లాడుతూ... తమ ఆధ్యాత్మిక యాత్రకు పెద్ద మనసుతో ముందుకు వచ్చి రూ. 50,000 ఆర్థిక సాయం అందించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టసమయాల్లోనే కాకుండా ధార్మిక, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్, జగదాంబ అమ్మవారి ఆశీస్సులు పాండురంగారెడ్డి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, తలారి రాములు, కొల్లూరి యాదగిరి,ఐలాపూర్ తండా పెద్దలు, సేవాలాల్ మహారాజ్ దీక్షా స్వాములు, స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాలమూరు బాధితులకు రూ.10 లక్షల

పరిహారం ఇవ్వాలి హరీష్‌రావు డిమాండ్




గద్వాల / పాలమూరు: కర్ణాటకలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పాలమూరు దళిత బాధితులకు తక్షణమే ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారాన్ని అందించాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు.కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించడంతో తాము ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు.
ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి పూర్తిస్థాయి వైద్యం అందించడంతోపాటు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు, ప్రమాద తీవ్రతను బట్టి బాధితులందరికీ తగిన పరిహారం అందించాలని కోరారు. కొందరు బాధితులకు సరైన వైద్యం అందక, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని పేర్కొన్నారు జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం విచారకరమని విమర్శించారు. ఒకప్పుడు పాలమూరు జిల్లా వ్యవసాయానికి, విత్తనోత్పత్తికి ప్రసిద్ధి చెందిందని హరీష్‌రావు గుర్తు చేశారు. వివిధ రకాల విత్తన పంటల సాగుతో పాటు విత్తన కంపెనీల ద్వారా స్థానికులకు ఉపాధి లభించేదని చెప్పారు.
గతంలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు వంటి పథకాలతో వ్యవసాయానికి అండగా నిలిచామని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయం గిట్టుబాటు కాక, స్థానికంగా ఉపాధి అవకాశాలు తగ్గడంతో కూలీలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆరోపించారు. వ్యవసాయానికి అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.విద్యుత్ సరఫరా, మోటార్ల నిర్వహణలో లోపాల వల్ల చివరి ఆయకట్టు భూములకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పాలమూరు ప్రజలు తమ సొంత గ్రామాల్లోనే వ్యవసాయం చేసుకుంటూ గౌరవంగా జీవించే పరిస్థితులు కల్పించాలని, వలసలను అరికట్టేందుకు ఉపాధి అవకాశాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమీన్‌పూర్‌లో వైభవంగా శరన్నవరాత్రులు

'మహా చండీ' అవతారంలో దుర్గాభవాని దర్శనం

- ఘనంగా కుంకుమార్చనలు, మహా అన్నదానం
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్న మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





అమీన్‌పూర్, అక్టోబర్ 14:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ పెద్ద చెరువు సమీపంలోని శ్రీ దుర్గాభవాని సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, కనులపండువగా కొనసాగుతున్నాయి. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా నాలుగో రోజు అమ్మవారు భక్తులకు 'మహా చండీ' అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. శ్రీమతి తుమ్మల ప్రసన్న లక్ష్మి – ప్రతాప్ రెడ్డి దంపతులు, తుమ్మల అనుష – దేవేందర్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని సామూహిక కుంకుమార్చనలు చేశారు. అమ్మవారికి సమర్పించిన దివ్య మహా హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

వేలాది మందికి మహా అన్నదానం:
పూజా కార్యక్రమాల అనంతరం శ్రీమతి, శ్రీ పోరెడ్డి పూజ – ధరంవీర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాద వితరణ సాగింది.భక్తుల సేవలో తుమ్మల కుటుంబం: ఈ సందర్భంగా శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ, తుమ్మల కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సేవలో నిమగ్నమై భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని కొనియాడారు. పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా కమిటీ సభ్యులు, వాలంటీర్లు నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొంటూ తుమ్మల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మక్కరాజుపేట గ్రామంలో

రైతుల రాస్తారోకో



● సరిపడా విద్యుత్ ఇవ్వాలని డిమాండ్

చేగుంట అక్టోబర్ 14 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామంలో రైతులకు సరిపడా విద్యుత్ అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులు రాస్తారోకో చేపట్టారు.గ్రామంలోని గాంధీ చౌరస్తా రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన తెలిపారు. పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మొగులయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, చిట్కుల రాజిరెడ్డి, సత్తిరెడ్డి, బీజేపీ పార్టీ అధ్యక్షులు బోయిన శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మెదక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వంత్ రెడ్డి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

భారత హెచ్‌పీవీ టీకాకు డబ్ల్యూహెచ్ఓ గుర్తింపు

ఏయే వయస్సుల వారికి అంటే..



భారత్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన హెచ్‌పీవీ టీకా సెర్వావాక్ కు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ముందస్తు అర్హత గుర్తింపు లభించింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేస్తున్న ఈ టీకా, యునైటెడ్ నేషన్స్ సంస్థలు కొనుగోలు చేసేందుకు మార్గం సుగమం చేసింది. దేశంలో అభివృద్ధి చేసిన తొలి లింగభేదం లేని నాలుగు రకాల హెచ్‌పీవీ వైరస్‌లను లక్ష్యంగా చేసుకునే టీకాగా సెర్వావాక్ గుర్తింపు పొందింది. హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే వ్యాధులను నివారించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుంది.
ఈ వయస్సుల వారు తీసుకోవచ్చు..
సెర్వావాక్ టీకాను 9 నుంచి 26 ఏళ్ల వయస్సున్న బాలికలు, బాలురు తీసుకోవచ్చు. భారత ఔషధ నియంత్రణ సంస్థ ఇప్పటికే ఈ టీకా వినియోగానికి అనుమతి ఇచ్చింది. హెచ్‌పీవీ వైరస్‌లోని 6, 11, 16, 18 రకాలను లక్ష్యంగా చేసుకుని ఈ టీకా పని చేస్తుంది. వీటిలో 16, 18 రకాల వైరస్‌లు మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ తోపాటు ఇతర కొన్ని క్యాన్సర్లకు కారణమయ్యే అధిక ప్రమాదకర రకాలు. 6, 11 రకాల వైరస్‌లు జననాంగాలపై మొటిమలు ఏర్పడడానికి కారణమవుతాయి. ఈ టీకా ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార, యోని, బాహ్య జననాంగాలు, మలద్వార క్యాన్సర్ల ముప్పును తగ్గించడంతోపాటు, పురుషుల్లో మలద్వార క్యాన్సర్, జననాంగాల మొటిమలను నివారించేందుకు సహాయపడుతుంది.వయస్సును బట్టి మారే డోస్..
ఈ టీకా మోతాదులు వయస్సును బట్టి మారుతాయి. 9 నుంచి 14 ఏళ్ల వయసున్న వారికి రెండు మోతాదులు ఇవ్వాల్సి ఉంటుంది. మొదటి మోతాదు తీసుకున్న ఆరు నెలల తర్వాత రెండో మోతాదు ఇస్తారు. 15 నుంచి 26 ఏళ్ల వయసున్న వారికి మూడు మోతాదులు అవసరం. మొదటి మోతాదు తీసుకున్న రెండు నెలల తర్వాత రెండోది, ఆరు నెలల తర్వాత మూడోది ఇవ్వాల్సి ఉంటుంది. టీకా తీసుకునే ముందు వైద్యుల సలహా మేరకు సరైన మోతాదుల షెడ్యూల్‌ను అనుసరించడం అవసరం.పురుషుల ఆరోగ్యానికి కూడా..హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే వ్యాధులను నివారించేందుకు సెర్వావాక్ ఉపయోగపడడంతో, మహిళలతో పాటు పురుషుల ఆరోగ్య పరిరక్షణలోనూ దీనికి ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు కారణమయ్యే వైరస్ రకాల నుంచి రక్షణ కల్పించడంలో హెచ్‌పీవీ టీకాలు కీలకమైనవి. సంస్థ ముందస్తు అర్హత గుర్తింపు ఇదని నిపుణులు తెలియజేస్తున్నారు.

అల్పాహార పథకం సూపర్ హిట్.. బడుల్లో 22 శాతం పెరిగిన హాజరు!



హైదరాబాద్:ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రికగా ప్రారంభమైన అల్పాహార పథకం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. ఈ పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరగడమే కాకుండా, వారిలో ఆరోగ్యపరమైన మార్పులు కూడా కనిఎ స్తున్నాయని ఓ స్వతంత్ర సర్వే స్పష్టం చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ పథకంపై 'థర్డ్ విజన్ రీసెర్చ్ అండ్ సర్వీసెస్' సంస్థ ఈ సర్వేను నిర్వహించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు హరే కృష్ణ మూమెంట్ (హెచ్‌కేఎం) చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా ఈ పథకం అమలవుతోంది. కొడంగల్‌తో పాటు కోస్గి, బొంరాసిపేట, దోమ, తాండూరు సహా పది మండలాల్లోని పాఠశాలల్లో 1,153 మంది విద్యార్థులు, 575 మంది తల్లిదండ్రులు, 176 మంది ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించి ఈ నివేదికను రూపొందించారు. సర్వేలో తేలింది ఇదే..నివేదిక ప్రకారం, ఈ పథకం ప్రారంభమయ్యాక 60 పాఠశాలల్లో ఏకంగా 1,525 మంది విద్యార్థులు కొత్తగా చేరారు. పాఠశాలల్లో అందిస్తున్న అల్పాహారాన్ని 99.9 శాతం విద్యార్థులు తింటుండగా, ఆకలితో అలమటించే వారి సంఖ్య 98.3 శాతం మేర తగ్గినట్లు తేలింది. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే హాజరు శాతం సగటున 20 నుంచి 22 శాతం పెరిగింది. ఉపాధ్యాయులు సైతం పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. 97.7 శాతం మంది సమయానికి అల్పాహారం అందుతోందని తెలిపారు. రుచి, నాణ్యతపై సానుకూల స్పందనవిద్యార్థుల్లో 92.7 శాతం మంది నాణ్యత బాగుందని చెప్పగా, 91.3 శాతం మంది రుచి బాగుందని కితాబిచ్చారు. మెనూలో బోండా-చట్నీ, దోశ-చట్నీలకు 95 శాతం పైగా విద్యార్థులు ఓటేశారు. అయితే, ఉప్మా-చట్నీకి కేవలం 75 శాతం మాత్రమే సానుకూల స్పందన లభించింది. మెనూలో వడను కూడా చేర్చాలని 29.2 శాతం మంది విద్యార్థులు కోరారు. నాణ్యతను మరింత మెరుగుపరచాలని కొందరు ఉపాధ్యాయులు సూచించారు. కొడంగల్‌లో విజయవంతమైన ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబరు 9న అన్ని కిచెన్‌లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఉదయం పూట ఆకలితో తరగతులకు వచ్చే అవస్థను తప్పించి, చదువుపై ఏకాగ్రత పెంచే ఈ పథకం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 14: బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తొమ్మిది జిల్లాల్లో బీఆర్ఎస్ భూములు, హోటల్స్ అన్నీ బయట పెట్టారన్నారు. తమ వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు.
ఏనుగు ఎక్కి ప్రగతి భవన్‌కు వెళ్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో బండీ అయ్యారని ఎంపీ విమర్శించారు. 'నా పేరు మీద అసైన్డ్ భూములు ఉన్నా, 22ఏ జాబితాలో ఉన్నా, ఇల్లీగల్ భూములు ఉన్నా అక్కడికి మీరు వెళ్లండి. అక్కడే అధికారులను పిలిచి రాసి ఇచ్చేస్తా. తెలంగాణ సమాజానికి నన్ను విలన్‌గా చూపించాలని మాజీ ఐపీఎస్ ఆఫీసర్ మాట్లాడారు. అమెరికాలో 6 ఏళ్లు ఉండి ఫైవ్ స్టార్ హోటల్ కట్టుకున్నా అని కేటీఆర్ చెప్పారు. ఇంత తెలివి ఉన్న కేటీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని పాలిస్తే రూ.8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆర్టిస్టుల డ్రామాలు బంద్ చేయాలంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ హితవుపలికారు.

డ్యూటీ మార్చారని పగ పెంచుకున్న కానిస్టేబుల్ - తోటి సిబ్బందిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ ప్రతీకారం!



రంగారెడ్డి జిల్లా :చేవెళ్ల జోన్‌లోని ఓ స్టేషన్‌లో జరుగుతున్న వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. సిబ్బందిపై కక్ష పెంచుకున్న ఓ అవినీతి కానిస్టేబుల్ స్టేషన్‌లో అందరికి సమస్యగా మారాడు. అందరిపై ఫిర్యాదులు చేస్తుండటంతో ఉన్నతాధికారులు పరిస్థితిని చక్కదిద్దే పనిలో పడ్డారు.గంజాయి కేసును రాజీ చేసే యత్నంచేవెళ్ల శివారు ప్రాంతంలో ఫామ్‌హౌస్‌లు అధికంగా ఉంటాయి. ఈ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఈ కానిస్టేబుల్‌కు మొదటి నుంచే వసూళ్లకు పాల్పడిన చరిత్ర ఉంది. కొన్నాళ్లుగా బ్లూ కోల్ట్స్ విభాగంలో పనిచేస్తున్న సదరు కానిస్టేబుల్ అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల గంజాయికి సంబంధించిన ఒక కేసును రాజీ చేయడానికి సైతం ఇతను ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు.కొద్ది రోజుల కిందట ఒక ఫామ్‌హౌస్‌లో గొడవ జరుగుతోందని డయల్ 112కు అందడంతో సదరు కానిస్టేబుల్ అక్కడికి చేరుకున్నాడు. అక్కడ పార్టీ చేసుకుంటున్న వ్యక్తులు మత్తు పదార్థాలు వినియోగించినట్లు తేలింది. దీంతో ఈ విషయాన్ని పై అధికారులకు తెలియకుండా ఉండేందుకు నిందితులతో కేసు సెటిల్?మెంట్? కోసం బేరసారాలు జరిపాడు. స్టేషన్ అధికారులు విచారణ జరపగా అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ ఘటనను అధికారులు తీవ్రంగా పరిగణించి, అతణ్ని బ్లూ కోల్ట్స్ విధుల నుంచి తొలగించి ఠాణా అంతర్గత విధులకు బదిలీ చేశారు.

రూల్స్ అంటే లెక్కే లేదు - 32 నెలల్లో ఏకంగా 3.77 కోట్ల ట్రాఫిక్ ఉల్లంఘనలు



హైదరాబాద్ :కొందరు ఏ శుభకార్యానికో వెళ్లొస్తుంటారు. మరికొందరు ఉపాధిరీత్యా బయటకు వస్తుంటారు. ఇలా ఏదో ఒక అవసరం కోసం రోజులో ఒక్కసారైన రోడ్డు ఎక్కాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి ఒక్కొసారి క్షేమంగా తిరిగిరాని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్ ఉల్లంఘనలు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పుతున్నారు. శాశ్వతంగా వైకల్యం బారినపడుతున్నారు. ట్రాఫిక్? నిబంధనల ఉల్లంఘనలపై భారీగా కేసులు నమోదవుతున్నా చాలా మంది వాహనదారుల్లో కనీస మార్పు రావడం లేదు. తాజాగా వెలువడిన గణాంకాలే ఇందుకు సజీవ సాక్ష్యం.తెలంగాణ వ్యాప్తంగా 2024 నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 వరకు అంటే కేవలం 32 నెలల కాలంలో ఏకంగా 3,77,56,997 ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఇందులో ఆందళనకర స్థాయిలో హెల్మెట్ లేని ప్రయాణానికి సంబంధించినవే 2.48 కోట్ల కేసులున్నాయి.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయటం, రాంగ్ రూట్‌లో దూసుకెళ్లడం, హైస్పీడ్‌లో వెళ్లటం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటివి ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. అవతలి వ్యక్తి సరిగ్గా వస్తున్నా కూడా వేరొకరి తప్పిదం వల్ల అనర్థాలు జరుగుతున్న ఘటనలు అనేకం ఉన్నాయి. నిర్లక్ష్య డ్రైవింగ్‌తో రాష్ట్రంలో ప్రతి ఏడాది సగటున 7,500 మంది చనిపోతున్నారు. 32 వేల మందికి పైగా గాయపడుతున్నారు. ఈ జాబితాలో 48 శాతం మంది వాహనం నడుపుతూ గాయపడినవారైతే, మిగిలిన 52 శాతం మంది ఏ తప్పు చేయకపోయినా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినవారి కారణంగా బలైపోతున్నారు.ప్రాణాలకు ముప్పుగా ఈ ఐదు నిర్లక్ష్యాలుహెల్మెట్ లేకుండా వాహనం నడపడం : మొత్తం ఉల్లంఘనల్లో దాదాపు 65 శాతం హెల్మెట్ లేకుండా నడిపిన కేసులే ఉన్నాయి. ఏవైనా అనుకోని ప్రమాదాల్లో తలకు గాయం కాకుండా హెల్మెట్ కాపాడగలదని తెలిసినా, అంతే నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారు. తప్పుడు మార్గంలో వాహనం నడపడం : ఇటువంటి ఉల్లంఘనలు 42.1 లక్షలకు పైగా నమోదయ్యాయి. కేవలం కొద్ది ప్రయాణ దూరాన్ని తగ్గించుకోవడం కోసం వాహనదారులు మృత్యువును కొనితెచ్చుకుంటారు.అతివేగం : అతివేగానికి సంబంధించిన కేసులు 25.2 లక్షలకు పైగా నమోదయ్యాయి. వేగం పెరిగేకొద్దీ వాహనాన్ని నియంత్రించలే కపోవడం లేదా ఆపలేకపోవడం వారి జీవితాలకు ముగింపును తెచ్చిపెడుతోంది.మద్యం సేవించి వాహనం నడపడం : మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు 8,93,000కు పైగా నమోదయ్యాయి. మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్లమీదున్నవారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు.మొబైల్ ఫోన్ వాడకం : వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడిన కేసులు 7,25,000కు పైగా ఉన్నాయి.చిన్నపిల్లలు తల్లితండ్రులను కోల్పోవడం వంటి విషాదాలకు కారణం అవుతాయి. దీంతోపాటు మైనర్ల డ్రైవింగ్ కూడా అనేక ప్రమాదాలకు కారణం అవుతోంది. అధికారులు హెచ్చరిస్తున్నా, అవగాహన కల్పిస్తున్నా ఈ పరిస్థితుల్లో మార్పులు రావడం లేదు.

ఏసీబీకి చిక్కిన తహసీల్దార్, సర్వేయర్ల ఆస్తులపై ఆరా - కందుకూరులో 10 ఎకరాల భూమి



రంగారెడ్డి జిల్లా :అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఓ వ్యక్తి తనకున్న 10 ఎకరాల్లో లేఅవుట్ వేసేందుకు అనుమతి కోసం హెచ్‌ఎండీఏకు దరఖాస్తు పెట్టుకున్నాడు. అందుకు ఆ భూమిని జాయింట్ సర్వే చేసి దానికి సంబంధించి పూర్తి వివరాలను హెచ్‌ఎండీఏ సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇందులో స్థానిక రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎమ్మార్వో సుదర్శన్‌రెడ్డితో కలిసి సర్వేయర్ శ్రీనివాసులు రూ.30 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. చివరికి రూ.20 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడ్డారు.హెచ్‌ఎండీఏ పరిధిలో లేఅవుట్ల అనుమతుల పేరుతో కొందరు అధికారులు ఇష్టారీతిన కాసులు దండుకుంటున్నారు. ప్లానింగ్ డిపార్ట్?మెంట్ నుంచి రెవెన్యూ విభాగం వరకు లంచం ఇవ్వనిదే, ఏ పనికి సంబంధించిన ఫైలు కదలదనేది అందరికీ బహిరంగ రహస్యమే. లేఅవుట్ కోసం అప్లై చేసుకుంటే తొలుత ఈ ఫైలు స్థానిక రెవెన్యూ విభాగానికి వెళుతుంది. అక్కడ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కలిసి జాయింట్ సర్వే చేసి సదరు భూమిలో ఎలాంటి వివాదాలు లేవని, నాలా కన్వర్షన్ జరిగినట్లు నిర్ధారించుకొని ఆ విషయాన్ని హెచ్‌ఎండీఏ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత అధికారుల పరిశీలనకు వెళుతుంది. అవినీతే ప్రధాన పా తహెచ్‌ఎండీఏలో మరోసారి ఇదే ఫైల్‌ను అదే రెవెన్యూ అధికారులు పరిశీలించి, బీఫైల్ క్లియరెన్సు చేయాల్సిన పని ఉంటుంది. ఇక్కడి నుంచి ప్లానింగ్ అధికారికి, అక్కడి నుంచి నేరుగా డైరెక్టర్‌కు తర్వాత హెచ్?ఎండీఏ కమిషనర్‌కు చేరుతుంది. ఈ మొత్తం తతంగంలో మొదటి నుంచి అవినీతే ప్రధాన పాత్ర పోషిస్తుంది. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎన్‌వోసీల పేరుతో భారీగా అవినీతికి పాల్పడుతున్నారు. తాజాగా అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడుతుండటంతో అవినీతి నిరోధక శాఖ అధికారుల దృష్టికి వచ్చింది.వీఆర్వో స్థాయి నుంచి తహసీల్దార్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టిన సుదర్శన్ రెడ్డి అబ్దుల్లాపూర్?మెట్ ప్రాంతంలో చాలామందితో మంచి సంబంధాలు ఉన్నట్లు సమాచారం. వారిని తన బినామీలుగా మార్చుకొని భారీ ఎత్తున అక్రమ సంపాదనకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఇక సర్వేయర్ శ్రీనివాసులు అవినీతికి మొదలు చివర అనేదే లేకుండా పోయింది. ఇంటి నుంచి సర్వే చేసేందుకు వెళ్లాలంటే ఆయా వ్యక్తులు కచ్చితంగా కారు పంపాల్సిందే. సర్వే తర్వాత విందు భోజనం అనంతరం అన్ని రకాల సౌకర్యాలు అడిగినంత ముడుపులు సమర్పించుకోవాలి.వ్యవహారంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. మూడు శాఖల అధికారులు మండల పరిధిలోని పసుమాముల, పెద్దఅంబర్‌పేట్ తదితర గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించారని తెలుస్తోంది.

తెల్ల 'బంగారం'.. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ రూ.9,200



జమ్మికుంట(కరీంనగర్): పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండ డంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి.సెప్టెంబరు23 నుంచి కొత్త పత్తి మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది. తొలి రోజుల్లో క్వింటాల్‌కు రూ.8600 వరకు ధర పలకగా.. రోజులు గడుస్తున్న కొద్దీ పత్తి నాణ్యత పెరగడం, వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి.ఈ సీజన్‌లో మార్కెట్‌కు ఇప్పటివరకు 2,500 క్వింటాళ్ల పత్తి వ చ్చింది. మంగళవారం జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌కు సుమారు 150 వాహ నాల్లో 690 క్వింటాళ్ల పత్తి రాగా, గరిష్ఠ ధర 9,200, మోడల్ ధర 8,900, కనిష్ఠ ధర ఎనిమిది వేల రూపాయలు లభించింది.

ఉపాధి కల్పనే ధ్యేయంగా అడుగులు - 5,341 సంస్థల స్థాపనకు ప్రభుత్వం ఆమోదం



హైదరాబాద్: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే పారిశ్రామిక విస్తరణపై దృష్టిసారించింది. రాజధానిలోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సైతం పరిశ్రమలు విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. గడిచిన 26 నెలల సమయంలోనే రాష్ట్రంలో 5,341 సూక్ష్మ మధ్య, భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.38,341.93 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో తెలంగాణలో 1,31,083 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.పెట్టుబడుల విస్తరణపై దృష్టిరా ష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పెట్టుబడులు అవసరమయ్యే రంగాల్లో కార్యకలాపాలు విస్తరించడం, పరిశ్రమల సంఖ్య కంటే వాటిలో పెట్టుబడుల విలువ అధికంగా ఉండేలా చూడటం వంటివి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంకేతంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడుల అభివృద్ధి విధానాలపై పరిశ్రమల శాఖ తాజాగా ప్రభుత్వానికి నివేదించింది.

హైదరాబాద్ నీటి సరఫరాపై సీఎస్ సమీక్ష.. కీలక ఆదేశాలు



హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో జలాశయాల్లో నీటి మట్టాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో, హైదరాబాద్ మహానగరానికి నిరంతరాయంగా తాగునీటిని సరఫరా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జలాశయాల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి నుంచి సుమారు 560 ఎంజీడీల నీరు అందుతోంది. దీనికి అదనంగా మరో 60 ఎంజీడీల నీటిని సమీకరించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా కృష్ణా నది నుంచి 15 ఎంజీడీలు, మిషన్ భగీరథ ద్వారా 40 ఎంజీడీలు, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల నుంచి 5 ఎంజీడీల అదనపు నీటిని తరలించనున్నారు. మల్లన్నసాగర్‌లో ప్రస్తుతం 5 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, నవంబర్ నాటికి పైప్‌లైన్ పనులు పూర్తయితే మరో 20 ఎంజీడీల నీరు లభించనుందని అధికారులు వెల్లడించారు.గత రెండు మూడు నెలలుగా భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో నీటి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అధికారులు సీఎస్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లలోని మురుగునీటి శుద్ధి ప్లాంట్లను పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని సీఎస్ సూచించారు. శుద్ధి చేసిన నీటిని తోటపని, వాహనాల శుభ్రత వంటి ఇతర అవసరాలకు వినియోగిం చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి 'గ్రీన్ ట్యాంకర్ల' ద్వారా ప్రత్యేకంగా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. తాగునీటిని ఇతర అవసరాలకు వృథా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.మంజీరా, సింగూర్ జలాశయాలపై ఆధారపడిన మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. నీటి పొదుపుపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సినీ ప్రముఖులతో కలిసి 60 రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంజయ్ జాజు తెలిపారు. ప్రతి నీటి చుక్కనూ అమూల్యమైనదిగా భావించి, నీటి పొదుపులో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకని దిక్కుతోచని స్థితిలో గొడ్డలి పార్టీ



అమరావతి, అక్టోబరు 14 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన నష్టాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. (బుధవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రం ఎంత అస్తవ్యస్తమైందో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకని దిక్కుతోచని స్థితిలో గొడ్డలి పార్టీ ఉందని విమర్శించారు.94 శాతం స్ట్రైక్ రేట్‌తో అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిందని మంత్రి కొల్లు రవీంద్ర ప్రస్తావించారు. రెండేళ్లలో అన్నివర్గాలకు న్యాయం చేస్తూ తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని వెల్లడించారు. కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి ఉందని తెలిపారు. తమ ప్రభుత్వంపై పార్టీ శ్రేణుల్లో జోష్‌తో ఉన్నారని చెప్పారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వన్‌సైడ్ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారని చెప్పారు. ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి బలమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల



అమరావతి: ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష : దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని లోకేశ్ వెల్లడించారు. డీఎస్సీ సిలబస్‌ను ఇప్పటికేవెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని నవంబర్ 3 లోగా పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.జాబ్ క్యాలెండర్ ప్రకారం : ఏటా డీఎస్సీ ప్రకటిస్తా మని ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం రాత్రి డీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, పురపాలక పాఠశాలల్లో 2,111 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 350, సొసైటీల్లో ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ పోస్టులు 260 కలిపి మొత్తం 2,721 ఉద్యోగాల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. నవంబరు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు ముందే పాఠశాల విద్యాశాఖ పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఇందులో ఖాళీలు, రిజర్వేషన్లు, అర్హతల పూర్తి వివరాలను ప్రకటిస్తుంది. సాధారణ పోస్టులతో పాటు ఈసారి ప్రత్యేక విద్య టీచర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. మొదట ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్నందున రెండు రోజులు ముందుగానే ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. కర్నూలులో 404 ఖాళీలుసాధారణ, ప్రత్యేక కర్నూలు జిల్లాలో 404 ఖాళీలు ఉన్నాయి. ఆ తర్వాత ప్రకాశంలో 291, వైఎస్సార్ కడపలో 227 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నారు. అత్యల్పంగా పార్వతీపురం మన్యంలో 15, విజయనగరంలో 18, పశ్చిమగోదావరిలో 20 పోస్టులు ఉన్నాయి. సొసైటీలు, ఇతర యాజమాన్యాల్లో మొత్తం 260 పోస్టులున్నాయి. అందులో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీలో ఉన్నవి 85 ఖాళీలు. ప్రిన్సిపల్ పోస్టులు మల్టీ జోన్ కాగా పీజీటీ, టీజీటీ జోనల్ పోస్టులు. ఆదర్శ పాఠశాలల్లో టీజీటీ పోస్టులను జోన్ పరిధి పోస్టులుగా ఇటీవల స్థానిక కేడర్‌లో ప్రభుత్వం పేర్కొంది.

కూటమి పాలనలో కొలువుల జాతర.. ఇచ్చిన మాటకు కట్టుబడ్డాం




అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొలువుల జాతర కొనసాగుతోందని, ఇచ్చిన మాటకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోందని టీడీపీ సీనియర్ నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. సీబీఎన్ అంటే డీఎస్సీ అని, డీఎస్సీ అంటేనే సీబీఎన్ అని, మాట ఇస్తే నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ మార్క్ పాలన అని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో రాష్ట్ర విద్యా వ్యవస్థ ప్రక్షాళన జరుగుతోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులు నరకం చూశారని వర్మ తీవ్రంగా విమర్శించారు. ఒక్క జాబ్ క్యాలెండర్ గానీ, డీఎస్సీ గానీ ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 150 రోజు ల్లోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారద ర్శకంగా, ప్రతిభ ఆధారంగా భర్తీ చేసి నిరుద్యోగుల ఇళ్లలో వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన కాంట్రాక్ట్ లెక్చరర్ల సేవలను పునరుద్ధరించా మని, 90 మంది ఎస్టీ యువతకు కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు, 700 కోయ భారతి టీచర్ పోస్టులను విజయవంతంగా భర్తీ చేశామని వివరించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల పారితోషికాన్ని ఒక పీరియడ్‌కు రూ. 150 నుంచి రూ. 375కు పెంచామని, దీనివల్ల వారు నెలకు గరిష్టంగా రూ. 27,000 అందుకునే అవకాశం కలిగిందని వర్మ తెలిపారు. అలాగే, పోలీస్ కానిస్టేబుల్ ట్రైనీలకు నెలకు ఇచ్చే స్టైపెండ్‌ను రూ. 4,500 నుంచి రూ. 12,000కు పెంచి, 5,757 మంది యువతకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ యువత సంక్షేమానికే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పునరుద్ఘాటించారు.యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు దానికి మించి 24 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని వర్మ ప్రశంసించారు. గత 26 నెలల్లోనే పారిశ్రామిక అనుకూల విధానాలతో గూగుల్, గ్రీన్‌కో వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సుమారు రూ. 29 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించారని గుర్తుచేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోనసీమ అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతానికి ప్రతిపక్షాలు కనీస జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచి 'నో అడ్మిషన్స్' బోర్డులు పెట్టే స్థాయికి తీసుకొచ్చామని వర్మ వివరించారు. ప్రజలు మరో 15 ఏళ్లు కూటమిని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం.



అమరావతి:మాజీ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఈడీ నోటీసులు ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో విచారణ మరింత వేగవంతమైంది. ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన కేసులో భాగంగా, హైదరాబాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో రూపొందించిన నూతన మద్యం విధానం, మద్యం బ్రాండ్ల ఆమోదం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది.ఈ కేసులో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రజత్ భార్గవను పలుమార్లు విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. సిట్ విచారణలో భాగంగా, నాటి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే మద్యం విధానంలో అక్రమాలు జరిగాయని, బేస్ ధరల పెంపును తాను వ్యతిరేకించినా పట్టించుకోలేదని భార్గవ వాంగ్మూలం ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి.సిట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, ఇప్పుడు ఆర్థిక లావాదేవీల మూలాలను శోధిస్తోంది. భార్గవను ప్రశ్నించడం ద్వారా ఈ కుంభకోణంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

ఏపీ స్థానిక ఎన్నికలు.. సీట్ల సర్దుబాటుపై తుది చర్చల్లో కూటమి నేతలు



అమరావతి, అక్టోబర్ 14: స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి కూటమి నేతలు మరోసారి సమావేశమయ్యారు. (బుధవారం) టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఏపీ టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, శివ శంకర్ పాల్గొన్నారు. సీట్ల సర్దుబాటుపై నేడు తుది చర్చలు జరగనున్నాయి. ఇక నిన్న(మంగళవారం) అర్ధరాత్రి వరకూ కూటమి నేతలు చర్చలు జరిపిన విషయం తెలిసిందే. జనసేన ఆరు కార్పొరేషన్లు, 40 మున్సిపాలిటీలు పొత్తులో భాగంగా ఇవ్వాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో మూడు కార్పొరేషన్లు, 15 వరకు పురపాలక సంఘాలు ఇచ్చేందుకు టీడీపీ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. బీజేపీకి ఒక కార్పొరేషన్ ఇచ్చేందుకు టీడీపీ సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌తో మాట్లాడి వస్తామని చెప్పి గత రాత్రి జనసేన నేతలు వెళ్లిపోగా.. ఈరోజు చర్చలలో ఇద్దరు పట్టుబడుతున్న విజయవాడలో అప్పుడే అభ్యర్థిపై నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం జనసేనాని సమక్షంలో వంగవీటి రాధా పార్టీలో చేరనున్నారు. విజయవాడ ఓసీ జనరల్ కావడంతో పొత్తులో తమకు వచ్చే సీటులో పోటీ చేయించేందుకు వంగవీటి రాధాను పార్టీలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఎన్నికల కమిషనర్ ప్రెస్‌మీట్ కూడా ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు కమిషన్ వాయిదా వేసిన విషయం తెలిసిందే.

వివేకా హత్య కేసు.. ఈడీ విచారణకు హాజరైన ఎంపీ అవినాశ్ రెడ్డి



అమరావతి:అమరావతి/హైదరాబాద్, అక్టోబర్ 14: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. మనీలాండరింగ్ కోణంలో ఎంపీని ఈడీ అధికారులు విచారించనున్నారు. ఈ సందర్భంగా 2019 నుంచి బ్యాంకు లావాదేవీలపై స్టేట్‌మెంట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఎంపీ అందజేశారు. రూ.40 కోట్ల సుపారీతో పాటు సంఘటనా స్థలంలో ఆధారాలు చెరిపి వేయడంపై ఈడీ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. న్యాయవాదితో కలిసి ఎంపీ అవినాశ్ రెడ్డి విచారణకు హాజరయ్యారు.వివేకా హత్య కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ల ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈడీ విచారణకు వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి హాజరయ్యారు. ఈ కేసులో వైసీపీ పెద్దల హస్తం ఉందని... రూ.40 కోట్ల డీల్ కుదిరిందని సునీల్ యాదవ్ స్పష్టీకరించిన విషయం తెలిసిందే. వైఎస్ వివేకా హత్య కేసులో జగన్, భారతి, అవినాశ్ రెడ్డిలే అంతిమ లబ్ధిదారులంటూ గతంలోనే ఆయన సంచలన కామెంట్లు చేశారు. ఈ ఏడాది ఆగస్టులో అవినాశ్ రెడ్డి నివాసంలో సోదాలు జరిపిన ఈడీ.. రూ.24 లక్షల నగదు, బ్యాంక్ లాకర్ కీని స్వాధీనం చేసుకుంది.వివేకా హత్య కోసం రూ.40 కోట్లు ఆఫర్ చేశారని గతంలోనే ఎంపీపై సీబీఐ అభియోగం మోపింది. సుపారీ, మనీ ట్రయిల్‌పై సునీల్ యాదవ్, దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా అవినాశ్ రెడ్డిని ఈడీ విచారించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైఎస్ భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి ఆర్థిక లావాదేవీలపై ఈడీ ఆరా తీస్తోంది. ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి లావాదేవీలపైనా వివరాల సేకరించింది. సుపారీ చెల్లింపులు, నిధుల మూలాలు, నగదు బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. మనీ ట్రయిల్‌పై సునీల్ యాదవ్, దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా అవినాష్‌రెడ్డిని ప్రశ్నించే అవకాశముంది. ఆర్థిక లావాదేవీల ఆధారంగా మనీలాండరింగ్ కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.ఈ ఏడాది ఆగస్టులో 21 అవినాష్ రెడ్డి నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ లెక్కల్లో చూపని రూ.24 లక్షల నగదు, రెండు బ్యాంకు లాకర్ తాళాలు, కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. ఆరుగురు నిందితుల విచారణ సహా ఇంట్లో దొరికిన కీలక డాక్యుమెంట్ల ఆధారంగా ఏ8 అవినాష్ రెడ్డిని ఈడీ విచారిస్తుంది.అలాగే ఈడీ గుర్తించిన బ్యాంకు లాకర్లు, నగదుపైనా అధికారులు ప్రశ్నించనున్నట్లు సమాచారం. జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే వైఎస్ వివేకా హత్యలో అవినాశ్ రెడ్డి పాత్రను సీబీఐ దాదాపుగా నిర్ధారించింది. వైసీపీ అధికారంలో ఉండగా కర్నూలులోని ఓ ఆస్పత్రి వద్ద కడప ఎంపీ అరెస్ట్ కాకుండా వైసీపీ శ్రేణులు హైడ్రామా సృష్టించారు. నాడు ఎంపీ అనుచరులు, వైసీపీ కార్యకర్తలు.. సీబీఐ అధికారుల వాహనాలను అడ్డుకుని, తీవ్ర ప్రతిఘటనకు దిగిన విషయం తెలిసిందే.

ఏపీకి భారీగా పెట్టుబడులు.. త్వరలో మూడు ప్రాంతాల్లో సదస్సులు



అమరావతి, అక్టోబరు 14: విశాఖపట్టణంలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు నవంబరులో జరగనుంది. ఈ సదస్సు సన్నాహకంగా ఏపీ వ్యాప్తంగా 5 ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే అక్టోబరు 7వ తేదీన విశాఖపట్నంలో, 12న కాకినాడలో రెండు సదస్సులు విజయవంతంగా పూర్తయ్యాయి.మిగిలిన 3 ప్రాంతీయ సదస్సులను అక్టోబరు 16వ తేదీన అమరావతిలో, అక్టోబరు 23వ తేదీన అనంతపురంలో, అక్టోబరు 26వ తేదీన తిరుపతిలో ఏపీ సర్కార్ నిర్వహించనుంది. ఈ మూడు సదస్సుల్లో మొత్తం 115 ఎంఓయూలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ సదస్సుల ద్వారా రాష్ట్రానికి రూ.79,628.04 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడులు రానున్నాయి. దీని ద్వారా సుమారు 1,8,038 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖ అధికారులు వెల్లడించారు.ప్రధాన రంగాలివే..పరిపాలన, రాజధాని అభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాలు, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఏరోస్పేస్-డిఫెన్స్, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం, టూరిజం, ఆతిథ్యరంగం, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి, సెమీకండక్టర్లు, ఆధునిక మెటీరియల్స్, స్పేస్, పాదరక్షల రంగంలో పెట్టుబడులు రాబోతున్నాయి. ఇప్పటికే ముగిసిన రెండు ప్రాంతీయ సదస్సుల్లో 46 అవగాహన ఒప్పందాలు నమోదు కాగా, వాటి వివరాలు, తదుపరి సదస్సుల్లో ఒప్పందాలు చేసుకోబోయే కంపెనీల తాత్కాలిక జాబితా, పెట్టుబడుల వివరాలను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

శ్రీ మహాచండీ దేవి అలంకారంలో కనకదుర్గమ్మ.. దర్శనానికి పోటెత్తిన భక్తులు



విజయవాడ, అక్టోబరు 14 : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. (బుధవారం) శ్రీ మహాచండీ దేవిగా అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. దేవిని దర్శించుకునేందుకు ఇవాళ ఉదయం నుంచి క్యూ లైన్‌లో భక్తులు బారులు తీరారు. ఆలయానికి భక్తులు బారీగా తరలి రావడంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 'జై దుర్గా .. జై జై దుర్గా' నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, విష్ట రక్షణ కోసం మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి, త్రిశక్తి రూపిణీగా శ్రీ మహాచండీ ఉద్భవించిందని పండితులు తెలిపారు.శ్రీ మహాచండీ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారని పండితులు వివరించారు. దేవిని పూజిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లేనని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి సంపదలు లభించి శత్రువులు.. మిత్రులుగా మారుతారని తెలిపారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..